

బయ్యారం చెరువు నిండా నీరు
పెద్ద కాలువల నిండా చెత్తాచెదారం...! 5లో

అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607
# జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక..

WANTED రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -134 గురువారం 7 ఆగస్టు 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -6 వెల - 5/- 01
Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## రిజర్వేషన్లు ఇవ్వకపోతే
# గద్దెదింపుతాం

న్యూఢిల్లీ,:ఆగస్టు6(జర్నలిస్ట్ వార్త): బీసీ రిజర్వేషన్ల బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపకపోతే.. ప్రధాని మోడీని గద్దెదించి, రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుని బీసీ రిజర్వేషన్లు సాధించుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ మెడలు వంచేందుకే ఢిల్లీలో మహాధర్నా చేపట్టామని.. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లులకు ఆమోదం తెలకపపోతే ప్రధాని మోడీని గద్దె దింపుతామని హెచ్చరించారు. బీజేపీ మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ చెప్పినా మోడీ ప్రధాని పదవి వదులుకోవడం లేదని.. 75 ఏళ్ల నిబంధన ఆయనకి వర్తించదా అని ప్రశ్నించారు. మోడీ గద్దె దిగినా.. దిగకపోయినా.. 2029లో మేమే ఆయనను గద్దె దింపి.. రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుంటామని..ఇదే మా శపథమని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మిగతాది 2లో...



బిసి రిజర్వేషన్లపై మీకెందుకు కక్ష
తెలంగాణపై గుజరాతీల పెత్తనం ఏంది?
మోడీపై నేరుగా విమర్శలు గుప్పించిన సిఎం రేవంత్
ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నాల ఉద్వేగ పూరిత ప్రసంగం
బిజెపి, బిఆర్ఎస్ తీరును తూర్పారా పట్టిన రేవంత్ రెడ్డి

# భారత్ పై మరో పిడుగు

భారత దిగుమతులపై మరో 25% అదనపు సుంకం విధిస్తూ ట్రంప్ ఉత్తర్వు

◆రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడమే కారణమని స్పష్టం చేసిన అమెరికా
◆రష్యాపై ఆంక్షలను బలపరిచేందుకే ఈ చర్యలని తెలిపిన వైట్ హౌస్
◆21 రోజుల తర్వాత అమల్లోకి రానున్న కొత్త టారిఫ్‌లు
◆ఇప్పటికే రవాణాలో ఉన్న సరుకులకు సెప్టెంబర్ 17 వరకు మినహాయింపు


2లో.

# చైనా పర్యటనకు మోదీ

గల్వాన్ ఘర్షణ తర్వాత మొదటిసారిగా...

షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) సదస్సులో పాల్గొనేందుకు మోదీ చైనా పర్యటన
ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో తియాంజిన్‌లో శిఖరాగ్ర సమావేశం
సరిహద్దు గస్తీపై ఒప్పందం తర్వాత మెరుగైన సంబంధాలు
ఇటీవలే చైనాలో పర్యటించిన రాజ్‌నాథ్, జైశంకర్, అజిత్ డోభాల్
నాలుగేళ్లుగా నెలకొన్న ప్రతిష్టంభనకు తెర!


2లో.



## అమెరికా చర్యలు అన్యాయం..

ట్రంప్ అదనపు టారిఫ్ లపై కేంద్రం స్పందన
ఇంధన భద్రత కోసమే రష్యా నుంచి దిగుమతులు అని వెల్లడి
21 రోజుల్లో అమల్లోకి రానున్న కొత్త టారిఫ్‌లు
జాతీయ ప్రయోజనాల రక్షణకు కట్టుబడి ఉంటామని స్పష్టీకరణ

న్యూఢిల్లీ:ఆగస్టు6(జర్నలిస్ట్ వార్త):భారత్ ఉత్పత్తులపై అదనపు సుంకాలు విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. దీన్ని దురదృష్టకరమైన చర్యగా పేర్కొంది.అదనపు సుంకాల విధింపును అన్యాయం, అసమంజసమైనవిగా భారత విదేశాంగశాఖ తన ప్రకటనలో పేర్కొంది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికిమిగతాది 2లో...

## గాంధీ కుటుంబాన్ని పొగడడానికే బిసి ధర్నా

సోనియా, రాహుల్ జపంలో తరించిన రేవంత్
జంతర్‌మంతర్ ధర్నాపై కిషన్ రెడ్డి ఎద్దేవా



న్యూఢిల్లీ,:ఆగస్టు6(జర్నలిస్ట్ వార్త): : జంతర్‌మంతర్‌లో కాంగ్రెస్ పార్టీ పెట్టుకున్న సభ.. గాంధీ కుటుంబాన్ని పొగడటానికే సరిపోయిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రాజకీయంగా ఎదురవుతున్న ఒత్తిడిని తట్టుకునేందుకు.. గాంధీ కుటుంబం అనుగ్రహం పొందాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ సభ పెట్టుకున్నారని ఆరోపించారు. ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ నాయకులు చేస్తున్న బీసీ ధర్నాపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి 31 నిమిషాల ప్రసంగంలో.. 50 శాతం కంటే ఎక్కువ సమయం రాహుల్, సోనియా జపం చేయడానికే సరిపోయిందని కిషన్ రెడ్డి విమర్శించారు. బీసీ రిజర్వేషన్లు ఇస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారు.. దాన్ని పూర్తిచేసుకోవాల్సిన బాధ్యత కూడా కాంగ్రెస్ దే అని ఆయన ఉద్ఘాటించారు.మిగతాది 2లో...

## సెప్టెంబర్ 30 డెడ్‌లైన్

జన్ ధన్ ఖాతాదారులకు ఆర్‌బీఐ కీలక ప్రకటన..

జన్ ధన్ ఖాతాదారులకు రీ-కేవైసీ తప్పనిసరి అని ఆర్‌బీఐ ఆదేశం
దేశవ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక శిబిరాల ఏర్పాటు
రీ-కేవైసీ పూర్తి చేయడానికి సెప్టెంబర్ 30 ఆఖరి గడువు
గడువులోగా పూర్తి చేయకపోతే ఖాతా లావాదేవీలపై ఆంక్షలు
జన్ ధన్ యోజన పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం



2లో.

# 15న స్త్రీశక్తికి శ్రీకారం

సింగపూర్‌మంత్రులను జగన్ బెదిరించారన్న చంద్రబాబు
కేబినేట్ సమావేశ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

అమరావతిఆగస్టు6(జర్నలిస్ట్ వార్త): రాష్ట్రంలో నూతన బార్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని ఏపీ సమాచార, ప్రసారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. 'స్త్రీ శక్తి' పేరుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందన్నారు. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు పార్థసారథి వెల్లడించారు. బుధవారం వెలగపూడిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు కీలక అంశాలను ప్రస్తావించడంతోపాటు- తమ సింగపూర్ పర్యటనకు సంబంధించిన అంశాలను ఈ సందర్భంగా మంత్రులతో సీఎం చంద్రబాబు పంచుకున్నారు.మిగతాది 2లో...




# కాంగ్రెస్ ఢిల్లీ ధర్నా అట్టర్ ఫ్లాప్

రాహుల్, ఖర్గేలు డుమ్మా కొట్టడమే నిదర్శనం
మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,:ఆగస్టు6(జర్నలిస్ట్ వార్త): బీసీలకు 42శాతం కోటా పేరిట సీఎం రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ ఢిల్లీ వెళ్లిన చేసిన డ్రామా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఢిల్లీ వేదికగా నిర్వహించిన దొంగ దీక్షకు.. కూతవేటు దూరంలో ఉండి రాహుల్ గాంధీ రాలేదని.. మాకు బీసీల కన్నా బిహారే ముఖ్యమని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాలేదని తెలిపారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన బీసీ ధర్నాపై హరీశ్‌రావు ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. మీ ధర్నాలో నిజాయితీ లేదని, బీసీలకు 42శాతం కోటా అమలు చేస్తారనే మాటలపై నమ్మకం రాహుల్ గాంధీ, ఖర్గే లతో పాటు-, తెలంగాణ ప్రజలకు కూడా లేదని సుస్పష్టం అయ్యిందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. మేం గుజరాత్ లో అడగలేదు, ఉత్తర్ ప్రదేశ్ లో అడగలేదుమిగతాది 2లో...



# రిజర్వేషన్లు ఇవ్వకపోతే గద్దెదింపుతాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని మోడీని గద్దె దింపుతామని హెచ్చరించారు. బీజేపీ మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ చెప్పినా మోడీ ప్రధాని పదవి వదులుకోవడం లేదని.. 75 ఏళ్ల నిబంధన ఆయనకి వర్తించదా అని ప్రశ్నించారు. మోడీ గద్దె దిగినా.. దిగకపోయినా.. 2029లో మేమే ఆయనను గద్దె దింపి.. రాహల్ గాంధీని ప్రధానిని చేసుకుంటామని..ఇదే మా శపథమని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని 150 సీట్లకే పరిమితం చేస్తామని సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీ–పీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వాలని రెండు బిల్లులను ఆమోదించాం. ఆనాటి సీఎం కేసీఆర్ బీసీలపై కక్ష్య గట్టి తెలంగాణలో 50 శాతం మించకుండా చట్టం చేశారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే చట్టాన్ని తొలగించేందుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును చట్టం చేసి గవర్నర్ రాష్ట్రపతికి పంపించారు. 50 శాతం క్యాప్‌ను తొలగించే ఆర్డినెన్స్ కూడా రాష్ట్రపతి దగ్గరకు వచ్చింది. నాలుగు నెలలు గడిచినా ఆమోదం లేదు. బీసీలకు అన్యాయం చేస్తుంటే గల్లీ నుంచి ఢిల్లీకి వచ్చి ధర్నా చేపట్టాం అని అన్నారు. హైదరాబాద్‌లో, తెలంగాణలో చేస్తే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు మాత్రమే ఉంటుంది. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేస్తే దేశ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు ఇస్తున్నారు. అదే విధంగా ఇండియా కూటమి పార్టీలు, నేతలు కూడా మద్ధతు ఇస్తున్నారు. తెలంగాణ కోసం పార్లమెంటులో మోదీ సర్కార్?తో కొట్లాడుతామని ధర్నాకు వచ్చి అండగా నిలిచారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జోడో యాత్ర చేసి దేశానికి రాహుల్ హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో కులగణన చేస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారని అంటూ, ఆ హామీ మేరకు 42శాతం చట్టం చేశామని అన్నారు. కామారెడ్డిలో 42 శాతం బీసీ డిక్లరేషన్ ఇచ్చాం. రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య కామారెడ్డిలో హామీ ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఏ ఒక్క ముఖ్యమంత్రి చేయని సాహసం మేము చేశాం. కేబినెట్ మంత్రులు నాకు అండగా నిలిచి 300 మంది సీఎంలు చేయలేని పనిని చేసే అవకాశం నాకు కల్పించారు. దేశానికే ఆదర్శంగా నిలబడటానికి తెలంగాణ సీఎంగా నాకు అవకాశం వచ్చింది. రాహుల్ గాంధీ సందేశాన్ని అందిపుచ్చుకుని.. జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. మోడీ సర్కార్ బిల్లులకు ఆమోదం తెలిపే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ, భాజపా నేతలు బీసీ రిజర్వేషన్ బిల్లులను అడ్డుకొని బలహీనవర్గాలకు అన్యాయం చేస్తున్నారని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు ఇస్తామంటే గుజరాత్ వారికి కడుపుమంట ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. గల్లీలో ఉండలేక ఢిల్లీలోనే తేల్చుకుందామని 'చలో ఢిల్లీ' చేపట్టామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలాగైనా సాధిస్తామన్నారు. ఢిల్లీలో ధర్నాకు వంద మంది ఎంపీలు, ఇండియా కూటమి పార్టీలు మద్దతు ఇచ్చాయన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం 4 కోట్ల మంది ముక్త కంఠంతో విజ్ఞప్తి చేశారు. జంతర్ మంతర్ వేదికగా మోదీ, ఎన్డీయేకు సవాల్ విసురుతున్నా. మా డిమాండ్‌ను ఆమోదిస్తారా?మిమ్మల్ని గద్దె దించాలా? మా ఆలోచనలు, బిల్లులను తుంగలో తొక్కే అధికారం మీకు ఎవరిచ్చారు? మోదీ మన బద్ధశత్రువు.. బలహీనవర్గాలకు న్యాయం చేసే ఆలోచన ఆయనకు లేదు. ఆయన మోచేతి నీళ్లు తాగే కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రామచంద్రరావుకు ఏమైంది?తెలంగాణలో మీరు బలహీనవర్గాలను ఓట్లు అడగలేదా?ప్రజలతో మీ అవసరం తీరిపోయిందా?పేరు బంధం తెగిన తెరాస పేగు బంధం కూడా తెలంగాణతో తెగిందా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈసందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై మరోసారి విరుచుపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పిస్తే.. ఆ రెండు పార్టీలు మోకాలడ్డేస్తున్నాయని ఫైర్ అయ్యారు. బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీలో మేం బిల్లులు ఆమోదిస్తే.. మా బిల్లును తుంగలో తొక్కే హక్కు మీకు ఎవరిచ్చారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీ పేరుతో కాంగ్రెస్ డ్రామాలేస్తుందని డ్రామారావు అంటుండు. కానీ డ్రామాలు ఆడేదే కల్వకుంట్ల ఫ్యామిలీ అని తెలంగాణ రాష్ట్రమంతా తెలుసని రేవంత్ కౌంటర్ ఇచ్చారు. డ్రామా మీ కుటుంబంలో ఉంటే.. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే చిత్తశుద్ధి మాకుందన్నారు. మీ ఇంట్లనే పరిస్థితి సక్కగ లేదు. ఒకరు బీసీలకు మద్ధతు అంటారు.. ఇంకొకాయన అసలు మాట్లాడరు.. మరొకరు మధ్యరకం అంటారు.. అటు– ఇటు– గానీ వాళ్లు నా గురించి మాట్లాతారా అని ఫైర్ అయ్యారు.వంద మీటర్ల గోతి తొవ్వి పాతిపెట్టినా మీకు బుద్ధి రాలేదని బీఆర్ఎస్‌ను క ్ డ ి గి ఎ ా ే ం శ ా ం ్ ు . బీసీ రిజర్వేషన్ల బిల్లులకు అసెంబ్లీలో మద్దతు తెలిపిన బీఆర్ఎస్.. ఆ బిల్లులకు కేంద్రం ఆమోదం తెలపాలని ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన మహాధర్నాకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు.బీసీల ఓట్లు– మీకు అవసరం లేదా.. బలహీనవర్గాల పట్ల ఇదేనా మీ చిత్తశుద్ధి అని నిలదీశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు నిలదీయట్లేదని ప్రశ్నించారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే ఆ చట్టాన్ని తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చిందని.. ఆ ఆర్డినెన్స్‌ను కూడా కేంద్ర ప్రభుత్వం తొక్కిపెట్టిందన్నారు. ఈ ధర్నాలు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యలే తదితరులు పాల్గొన్నారు.

# చైనా పర్యటనకు మోదీ

## గల్వాన్ ఘర్షణ తర్వాత మొదటిసారిగా...

న్యూఢిల్లీ,:ఆగస్టు6(జర్నలిస్ట్ వార్త):

భారత్, చైనా సంబంధాలలో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. గల్వాన్ లోయ ఘర్షణల అనంతరం తొలిసారిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనాలో పర్యటించనున్నారు. చైనాలోని తియాంజిన్ నగరంలో ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీలలో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ఆయన వెళ్లనున్నారు. 2020లో గల్వాన్‌లో ఇరు దేశాల సైనికుల మధ్య జరిగిన ఘర్షణల తర్వాత ద్వైపాక్షిక సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నాలుగేళ్ల తర్వాత ప్రధాని మోదీ చైనాలో పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది.గత నాలుగేళ్లుగా వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి నెలకొన్న సైనిక ప్రతిష్టంభనకు తెరదించుతూ, సుమారు 3500 కిలోమీటర్ల సరిహద్దులో గస్తీ నిర్వహణపై ఇరు దేశాలు ఇటీవల ఒక ఒప్పందానికి వచ్చాయి. ఈ ఒప్పందం తర్వాత ద్వైపాక్షిక చర్చల్లో కీలక పురోగతి లభించింది. ఈ సానుకూల వాతావరణంలోనే ప్రధాని పర్యటన ఖరారైంది. చివరిసారిగా ప్రధాని మోదీ 2019లో చైనాలో పర్యటించారు. ఆ తర్వాత 2024లో రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సు సందర్భంగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు.ప్రధాని పర్యటనకు ముందు, గత రెండు నెలలుగా భారత ఉన్నత స్థాయి ప్రతినిధులు చైనాలో పర్యటించారు. జూలైలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఎస్సీవో విదేశాంగ మంత్రుల సమావేశం కోసం తియాంజిన్ వెళ్లి, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో చర్చలు జరిపారు. జూన్‌లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కూడా వేర్వేరు ఎస్సీవో సమావేశాల కోసం చైనాను సందర్శించారు.

ఈ పర్యటనల సందర్భంగా భారత్ తన వైఖరిని స్పష్టంగా తెలియజేసింది. ఉగ్రవాదంపై ఆందోళనలను చేర్చలేదన్న కారణంతో ఎస్సీవో రక్షణ మంత్రుల సంయుక్త ప్రకటనను భారత్ అంగీకరించలేదు. ఉగ్రవాదంపై ద్వంద్వ వైఖరిని విడనాడాలని, లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని అజిత్ డోభాల్ ఎస్సీవో వేదికగా గట్టిగా డిమాండ్ చేశారు. ఈ పరిణామాల తర్వాత జరుగుతున్న ప్రధాని మోదీ పర్యటనపై అంతర్జాతీయంగా ఆసక్తి నెలకొంది.

# 15న స్త్రీశక్తికి శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

పర్యాటక రంగంలో పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని.. అరకు, భవానీ ఐలాండ్స్‌లో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి చెప్పారు. రూ.900 కోట్ల ఏపీ బీడీసీఎల్ రుణాలకు ప్రభుత్వ హామీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. వైష్ణవి ఇన్‌ఫ్రా కంపెనీకి 25 ఎకరాల తితిదే భూమిని ఇచ్చేందుకు క్యాబినెట్ అనుమతి ఇచ్చినట్లు వెల్లడించారు. బీసీ వర్గాల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని చెప్పారు. మత్స్యకారులు, నాయీ బ్రాహ్మణులకు గౌరవ వేతనం పెంచామన్నారు. 40వేల హెయిర్ కటింగ్ షాపులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు– తెలిపారు. స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నామని.. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కేబినెట్ మంత్రులను సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. అయితే ఆగస్ట్ 15వ తేదీ.. స్వాతంత్ర దినోత్సవమని.. ఆ రోజు చాలా కార్యక్రమాలు ఉంటాయని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు మంత్రులు విన్నవించారు. కానీ టైమ్ అడ్జెట్ చేసుకుని ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరుకావాలని వారికి సీఎం సూచించారు. ఇక ఈ కేబినెట్ సమావేశంలో కొత్త బార్ పాలసీను ఆమోదించారు. అయితే కల్లు గీత కార్మికుల కోసం కేటాయించిన షాపుల్లో బినామీలు వస్తే సహించనని హెచ్చరించారు. ఆర్టీసీ బస్సుల్లో స్త్రీలకు ఉచిత ప్రయాణం ప్రారంభానికి ముందే.. ఆటో డ్రైవర్లను పిలిపించి వారితో మాట్లాడాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ సమావేశంలో సూచించారు. ఈ సూచనపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఆటో డ్రైవర్లను వెంటనే పిలిపించి వారితో సమావేశం ఏర్పాటు–చేయాలని అధికారులకు సీఎం ఆదేశించారు. వారితో మాట్లాడి తగిన సహాయం చేయాలని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా సూచించారు.వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ దెబ్బకు సింగపూర్ వాళ్లు ఎట్టి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్‌కు రానని చెప్పారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో వారు.. అక్కడికి వెళ్లి సింగపూర్ మంత్రులను బెదిరించారని చెప్పారు. కేసులు పెడతామని బెదిరించి వాళ్లను భయపెట్టే పరిస్థితి జరిగిందని తెలిపారు. అలాగే సీడ్ క్యాపిటల్‌లో తాము భాగస్వామ్యం కాబోమని వారు స్పష్టం చేశారని పేర్కొన్నారు.

పార్టనర్ షిప్ సమ్మిట్‌కు వాళ్లని రమ్మని ఆహ్వానించామని తెలిపారు. స్నేహ సంబంధాలు కొనసాగించాలని వారిని సూచించినట్లు– పేర్కొన్నారు. అందుకు వాళ్లు సైతం ఒప్పుకున్నారని చెప్పారు.. సింగపూర్ పర్యటనలో భాగంగా మొత్తం 41 సమావేశాల్లో పాల్గొన్నానన్నారు. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ప్రమోషన్‌లో భాగంగా ఏపీకి పెట్టు–బడులు ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు జులై 26 నుంచి 31వ తేదీ వరకు సింగపూర్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులు, కంపెనీ సీఈఓలు, పారిశ్రామికవేత్తలతో ఆయన వరుసగా భేటీ–లు నిర్వహించారు. ఆ క్రమంలో పెట్టు–బడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, వనరులు, ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, పారిశ్రామిక పాలసీ, భూమి లభ్యత తదితర అంశాలను వారికి సీఎం చంద్రబాబు సోదాహరణగా వివరించారు.

ఇక ఈ ఏడాది నవంబర్‌లో విశాఖపట్నం వేదికగా పెట్టు–బడుల సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు సింగపూర్‌లోని పారిశ్రామికవేత్తలను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. అలాగే ఈ పర్యటనలో భాగంగా రౌండ్ టేబుల్ సమావేశాలు సైతం నిర్వహించారు. అదే విధంగా ఆ దేశంలోని వివిధ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ సంస్థలను సీఎం చంద్రబాబు సందర్శించిన విషయం విదితమే. ఈ సింగపూర్ పర్యటనలో సీఎం చంద్రబాబు వెంట.. మంత్రులు నారా లోకేష్, టీ–జీ భరత్, పి నారాయణతోపాటు– పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ పర్యటనను ముగించుకుని జులై 30వ తేదీన చంద్రబాబు, మంత్రులు లోకేష్, టీ–జీ భరత్‌లు అమరావతికి తిరిగి వచ్చిన విషయం తెలిసిందే.జగన్ ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్ ప్రభుత్వం భయపడిందని సీఎం చంద్రబాబు అన్నారు. సడలిన నమ్మకాన్ని పునరుద్ధరించేందుకు చాలా కష్టపడాల్సి వచ్చిందని చెప్పారు. మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం రాజకీయాంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. పెట్టుబడుల సదస్సుకు వచ్చేందుకు సింగపూర్ ప్రభుత్వం తేలిగ్గా అంగీకరించలేదన్నారు. వైకాపా హయాంలో సింగపూర్ వెళ్లి మరీ అక్కడి మంత్రులను బెదిరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు ఏడాదిగా సబ్జెక్టు నేర్చుకుంటూ మెరుగ్గా పనిచేశారు. ఇక హనీమూన్ కాలం వదిలి పాలనలో దూకుడు పెంచాలి. తప్పుడు వార్తల ప్రచారం, వైకాపా కుట్రలు, అతి తెలివైన నేరగాళ్ల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలి. మహిళలపై అసభ్య వ్యాఖ్యలను గట్టిగా తిప్పికొట్టాలి. అంతర్జాతీయ సంబంధాలకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు– చేస్తాం. సింగపూర్ విధానాల స్టడీకి మంత్రులు దశలవారీగా అక్కడికి వెళ్లాలి. ప్రభుత్వం పట్ల ప్రజల్లో పూర్తి సానుకూలత ఉంది. మంత్రుల పనితీరుతో అది మరింత పెరగాలి. ఎమ్మెల్యేలతో మాట్లాడా.. పొరపాట్లు– సరిదిద్దుకుంటామని చెప్పారు. జనసేన, భాజపా నేతలు కూడా లోపాలను సరిదిద్దుకోవాలి. మంత్రులు తమ శాఖలపై ప్రాజెక్టు రిపోర్టులు తయారు చేసుకోవాలి. వచ్చే క్యాబినెట్ భేటీలో ప్రతి మంత్రితో వారి శాఖపై మాట్లాడిస్తా అని చంద్రబాబు చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు టికెట్ నమూనాను ఈ సందర్భంగా మంత్రులకు సీఎం చూపించారు.

# భారత్ పై మరో పిడుగు

## భారత దిగుమతులపై మరో 25% అదనపు సుంకం విధిస్తూ ట్రంప్ ఉత్తర్వు

న్యూఢిల్లీ,:ఆగస్టు6(జర్నలిస్ట్ వార్త):

రష్యా నుంచి చమురు కొనుగోలును కొనసాగిస్తున్న భారత్‌పై అమెరికా కఠిన వైఖరి అవలంబించింది. భారతదేశం నుంచి వచ్చే దిగుమతులపై అదనంగా 25 శాతం టారిఫ్ (సుంకం) విధిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం ఒక కార్యనిర్వాహక ఉత్తర్వుపై (ఎగ్జిక్యూటివ్ ఆర్డర్) సంతకం చేశారు. గత వారం ప్రకటించిన 25 శాతం సుంకానికి ఇది అదనం కావడం గమనార్హం.ఉక్రెయిన్‌పై సైనిక చర్య నేపథ్యంలో రష్యాపై విధించిన ఆంక్షలను మరింత బలోపేతం చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వైట్ హౌస్ ఒక ప్రకటనలో వెల్లడించింది. భారతదేశం ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకోవడం తమ జాతీయ భద్రతకు, విదేశాంగ విధానానికి ముప్పుగా పరిగణిస్తున్నట్లు అమెరికా పేర్కొంది. "అందువల్ల, వర్తించే చట్టాలకు అనుగుణంగా, యునైటెడ్ స్టేట్స్ కస్టమ్స్ భూభాగంలోకి దిగుమతి అయ్యే భారతీయ వస్తువులపై 25 శాతం అదనపు సుంకం విధించబడుతుంది" అని ఉత్తర్వులో స్పష్టం చేశారు.ఈ కొత్త సుంకాలు ఉత్తర్వుపై సంతకం చేసిన 21 రోజుల తర్వాత అమెరికాలోకి ప్రవేశించే అన్ని అర్హత కలిగిన భారతీయ వస్తువులపై అమల్లోకి వస్తాయి. అయితే, ఈ గడువుకు ముందే రవాణాలో ఉండి, సెప్టెంబర్ 17వ తేదీలోపు కస్టమ్స్ క్లియరెన్స్ పొందే సరుకులకు ఈ నిబంధనల నుంచి మినహాయింపు కల్పించారు. ఇప్పటికే ఉన్న సుంకాలను యథాతథంగా కొనసాగిస్తూ, ఈ కొత్త టారిఫ్‌లను అదనంగా విధించనున్నారు.ఈ ఉత్తర్వులకు లోబడి ఉన్న వస్తువులు కఠినమైన కస్టమ్స్ నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. వాటిని అమెరికాలోని విదేశీ వాణిజ్య జోన్లలో 'ప్రివిలేజ్డ్ ఫారిన్ స్టేటస్' కింద మాత్రమే అనుమతిస్తారు. మారుతున్న పరిస్థితులు, ప్రభావిత దేశాల ప్రతిచర్యలు లేదా రష్యా, భారత్ విధానాలలో గణనీయమైన మార్పుల ఆధారంగా ఈ ఉత్తర్వును సవరించే అధికారాన్ని ట్రంప్ తన వద్దే ఉంచుకున్నారు.ఇదే సమయంలో, రష్యాతో ఇతర దేశాల చమురు వాణిజ్యాన్ని నిశితంగా గమనించాలని, అవసరమైతే ఇలాంటి చర్యలనే సిఫారసు చేయాలని వాణిజ్యం, విదేశాంగ, ట్రెజరీ వంటి కీలక విభాగాలను ట్రంప్ ఆదేశించారు.

# అమెరికా చర్యలు అన్యాయం.

(మొదటి పేజీ తరువాయి)

అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.

రష్యా నుంచి భారత్ చమురు దిగుమతులను అమెరికా లక్ష్యంగా చేసుకుంది. ఈ వ్యవహారంపై మా వైఖరిని ఇప్పటికే స్పష్టం చేశాం. మార్కెట్ అంశాలపై ఆధారపడే మా దిగుమతులు ఉన్నాయి. 140 కోట్లమంది దేశ ప్రజల ఇంధన భద్రతను నిర్ధార్ధరించడం మా బాధ్యత. ఇతర అనేక దేశాలు తమ సొంత ప్రయోజనాల కోసం చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. భారత్‌పై అదనపు సుంకాలను విధించాలని అమెరికా నిర్ణయించడం దురదృష్టకరం. ఈ చర్యలు అన్యాయం, అసమంజసమైనవని పునరుద్ఘాటిస్తున్నాం. మా జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అని భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు జరుపుతున్న భారత్‌పై మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు– అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధించారు. దీంతో భారత్ నుంచి దిగుమతయ్యే ఉత్పత్తులపై 50 శాతం సుంకం వర్తించనుంది. ఈ మేరకు బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. రష్యా చమురు కొనుగోళ్ల విషయంలో అక్కసు వెళ్లగక్కుతున్న ట్రంప్.. 24 గంటల్లో భారత్‌పై భారీ టారిఫ్ వేస్తానని మంగళవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజా చర్యలు తీసుకున్నారు. ఇదిలావుంటే తాజా పరిణామంపై కాంగ్రెస్ స్పందించింది. నరేంద్ర మోదీ మిత్రుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మొత్తంగా 50 శాతం సుంకం విధించారని తెలిపింది. ట్రంప్ నిరంతరం మన దేశంపై చర్యలు తీసుకుంటు–న్నా.. ప్రధాని మోదీ మాత్రం కనీసం ఆయన పేరును కూడా ప్రస్తావించడం లేదంటూ విమర్శించింది. ఇప్పటి–కై–నా ప్రధాని మోదీ ధైర్యం చూపించాలని, ట్రంప్ చర్యలకు తగిన సమాధానం ఇవ్వాలని కోరుతూ 'ఎక్స్'లో పోస్టు పెట్టింది.

# కాంగ్రెస్ ఢిల్లీ ధర్నా అట్టర్ ఫ్లాప్

(మొదటి పేజీ తరువాయి)

మహారాష్ట్రలో అడగలేదు తెలంగాణలోనే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అడుగుతున్నాం అని రేవంత్ రెడ్డి ప్రసంగిస్తే.. అదే సమయంలో రాహుల్ గాంధీ గారూ.. ఈ పోరాటం తెలంగాణ కోసం మాత్రమే కాదు, యావత్ దేశం కోసం చేస్తున్న పోరాటం అని ట్వీట్ చేస్తరు. ఒకే రోజు, ఒకే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు, రాహుల్ గాంధీ చెప్పిన మాటలకే పొంతన లేదని విమర్శించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ మీద కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో రెండు నాల్కల ధోరణి చూస్తేనే అర్థమవుతున్నదని అన్నారు.మీరు ప్రజలను కొన్నిసార్లు మోసం చేయవచ్చు లేదా కొంతమంది ప్రజలను అన్నిసార్లు మోసం చేయవచ్చు. కానీ అందర్నీ అన్ని సమయాల్లో మోసం చేయలేరు ' అని అబ్రహం లింకన్ చెప్పిన నీతి వాక్యాన్ని ఈ సందర్భంగా హరీశ్‌రావు ప్రస్తావించారు. ఇదిలావుంటే సీనియర్ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును మాజీమంత్రి హరీశ్‌రావు ఖండించారు. ఇందిరమ్మ రాజ్యం అని గొప్పలు చెప్పుకొంటూ మహిళా సభ్యురాలి పట్ల కర్కశంగా వ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడమే సబిత చేసిన తప్పా అని ప్రశ్నించారు. మంత్రి సమక్షంలోనే కాంగ్రెస్ నాయకులు వీధి రౌడీలుగా బెదిరింపులకు పాల్పడుతుంటే అడ్డుకోవాల్సిన పోలీసులు వారితో కలిసి మహిళా ఎమ్మెల్యేపై దౌర్జన్యానికి పాల్పడటం దుర్మార్గమని విమర్శించారు. ఆమెపై అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ తాటాకు చప్పుళ్లు, రౌడీ మూకల దాడులకు భారత రాష్ట్ర సమితి భయపడదన్నారు. ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని, ప్రజాక్షేత్రంలో వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని హరీశ్‌రావు తెలిపారు.

# గాంధీ కుటుబాన్ని పొగడడానికే బిసి ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

అందుకోసం న్యాయపరమైన, చట్టపరమైన అంశాలపై దృష్టిసారించి, చిత్తశుద్ధితో పనిచేయాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం అది చేయలేక.. బట్టకాల్చి బీజేపీ మీద వేస్తామంటే చూస్తు ఊరుకోమని కిషన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. చట్టపరమైన, న్యాయపరమైన ప్రణాళిక లేకుండా.. కామారెడ్డి డిక్లరేషన్‌ను రాహుల్ గాంధీ ప్రకటించారని గుర్తు చేశారు. 18 నెలలు గడుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి డిక్లరేషన్‌లో పేర్కొన్న అంశాల అమలు ఊసెత్తడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రధాని నరేంద్ర మోదీని రేవంత్ రెడ్డి విమర్శిస్తే.. అది ఆకాశం మీద ఉమ్మేయడమే అని కిషన్ రెడ్డి విర్శించారు. వివిధ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు– చేయాలి కానీ ఆ దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని అన్నారు. రజకులు, గౌడ్లు.. ఇలా ఏ ఒక్క బీసీ వర్గాన్ని వదలకుండా అందరినీ కాంగ్రెస్ నిట్టనిలువునా మోసం చేసిందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే.. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత బయటపడుతుందని నిర్వహించడం లేదన్నారు. రిజర్వేషన్ల పేరుతో డ్రామాలు ఆడుతున్నారు తప్ప.. సీఎం రేవంత్‌కు బీసీలకు సాధికారత కల్పించే విషయంలో చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. తెలంగాణలో ధర్నా చేస్తే.. ఎవరూ పట్టించుకోరని.. ఢిల్లీకి వచ్చి పగటివేషాలు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎవరు అధికారంలో ఉన్నా.. మజ్లిస్ పార్టీ చెప్పినట్లు– పనిచేస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారికంగా 10శాతం ముస్లింలను బీసీల్లో చేర్చి 42శాతం రిజర్వేషన్ అమలు చేస్తే.. బీసీలకు రాజ్యాధికారం కష్టమేననేది తెలంగాణ సమాజానికి అర్థమైందన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ముస్లింలతో కూడిన బీసీ రిజర్వేషన్లను బీజేపీ అంగీకరించదని తేల్చి చెప్పారు. దేశంలో మోదీ నేతృత్వంలో ప్రజలకు సుస్థిరమైన పాలన అందుతోందని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# సెప్టెంబర్ 30 డెడ్‌లైన్

## జన్ ధన్ ఖాతాదారులకు ఆర్‌బీఐ కీలక ప్రకటన..

ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన (పీఎంజేడీవై) ఖాతాదారులకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) ఒక ముఖ్యమైన ప్రకటన జారీ చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న జన్ ధన్ ఖాతాదారులు సెప్టెంబర్ 30 నాటికి తమ రీ–కేవైసీ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఖాతాదారుల సౌలభ్యం కోసం గ్రామ పంచాయతీ స్థాయిలోనే ప్రత్యేక శిబిరాలను నిర్వహించాలని బ్యాంకులను ఆదేశించింది. జూలై 1న ప్రారంభమైన ఈ కార్యక్రమం సెప్టెంబర్ 30 వరకు కొనసాగుతుంది.ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన పథకం ప్రారంభమై పదేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం తెలిపారు. నిబంధనల ప్రకారం, యాంటీ–మనీ లాండరింగ్ ప్రోటోకాల్స్‌లో భాగంగా ప్రతి పదేళ్లకు ఒకసారి కస్టమర్ వివరాలను ధృవీకరించుకోవడం తప్పనిసరి అని ఆయన వివరించారు. ఈ ఏడాది పెద్ద సంఖ్యలో జన్ ధన్ ఖాతాలకు కేవైసీ అప్‌డేషన్ గడువు ముగియనుందని, గడువులోగా రీ–కేవైసీ పూర్తి చేయని ఖాతాలపై లావాదేవీల పరిమితులు విధించడం లేదా తాత్కాలికంగా సస్పెండ్ చేసే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమం కింద దేశవ్యాప్తంగా సుమారు లక్ష గ్రామ పంచాయతీలలో బ్యాంకులు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నాయి. ఈ క్యాంపులలో రీ–కేవైసీ సేవలతో పాటు, కొత్త బ్యాంక్ ఖాతాలు తెరవడం, సూక్ష్మ బీమా, పెన్షన్ పథకాలలో చేరడం, వినియోగదారుల ఫిర్యాదులను పరిష్కరించడం వంటి సేవలను కూడా అందిస్తున్నాయి.2014లో ప్రారంభమైన జన్ ధన్ యోజన ద్వారా ఇప్పటివరకు 55 కోట్లకు పైగా బ్యాంకు ఖాతాలు తెరిచారని, దీనివల్ల కోట్లాది మంది పౌరులు బ్యాంకింగ్ వ్యవస్థలోకి అడుగుపెట్టారని ప్రధాని నరేంద్ర మోదీ ఈ పథకం పదో వార్షికోత్సవం సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిరంతరాయంగా అందాలన్నా, బ్యాంకింగ్ సేవలకు ఎలాంటి ఆటంకం కలగకూడదన్నా జన్ ధన్ ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, సెప్టెంబర్ 30లోగా తమ రీ–కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# అనుమతులు లేని శ్రీ చైతన్య స్కూల్ సీజ్..

## మరో బ్రాంచ్ కు విద్యార్థులు తరలింపు...



**కొత్తగూడెం/ఆగస్టు6(జర్నలిస్ట్ వార్త):** ఎట్టకేలకు అక్రమంగా నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను విద్యాశాఖ అధికారులు సీజ్ చేశారు. గత మూడేళ్లుగా చుంచుపల్లి తండాలో ఎటువంటి అనుమతులు లేకుండా పాఠశాలను నిర్వహిస్తున్నప్పటికీ పట్టించుకోని విద్యాశాఖ అధికారులు బుధవారం సీజ్ చేశారు. ఆ క్యాంపస్ లో చదువుకుంటున్న విద్యార్థులను ఇతర శ్రీ చైతన్య బ్రాంచ్ లకు వాహనాల్లో తరలించారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఇదేం పద్ధతని విద్యార్థుల తల్లిదండ్రులు సిబ్బందిని నిలదీశారు. మూడేండ్లుగా నిర్వహణ, పట్టించుకోని విద్యాశాఖ అధికారులు. మమ్మల్ని ఆపే వాళ్ళు ఎవరూ లేరు అన్న చందంగా ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్టమొచ్చినట్లుగా ఎటువంటి అనుమతులు లేకుండా విద్యాసంస్థలను నెలకొల్పుతున్నారు. చుంచుపల్లి మండలంలోని నందా తండాలో అక్రమంగా మూడేళ్ల నుంచి శ్రీ చైతన్య పాఠశాల పేరుతో ఎటువంటి అనుమతులు లేకుండా పాఠశాలను నిర్వహిస్తున్నారు. శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యంతో విద్యాశాఖ అధికారులకు ఏమైనా ఒప్పందం జరిగి ఉంటుందేమో అని, అందువల్లనే ఇప్పటిదాకా చూసి చూడనట్లు వ్యవహరించారని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపణలు చేస్తున్నారు. దిక్కుతోచని స్థితిలో తల్లిదండ్రులు.. మా పాఠశాలలో చేరితే మీ పిల్లలకి ఐఐటీ కోర్సులు నేర్పిస్తామని, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తామని అడ్మిషన్ల కోసం తల్లిదండ్రుల ఇళ్లకు వెళ్లి మాయమాటలు చెప్పి ప్రైవేటు విద్యాసంస్థలు పాఠశాలలో చేర్పించుకుంటారు. ఎన్నో ఆశలతో తమ పిల్లలు వృద్ధిలోకి రావాలని, వేలకు వేలు ఫీజులు కట్టి తల్లిదండ్రులు పాఠశాలలో చేర్పిస్తారు. కానీ ఆ పాఠశాలకు పర్మిషన్లు ఉన్నాయా, అర్హత కలిగిన ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్నారా అని మాత్రం ముందుగానే చెక్ చేసుకోవడం లేదు. ఫలితంగానే శ్రీ చైతన్య లాంటి అక్రమ పాఠశాలలు పుట్టుకొస్తున్నాయి, తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయి. అర్ధాంతరంగా విద్యాశాఖ అధికారులు పాఠశాలను సీజ్ చేసే సరికి విద్యార్థుల తల్లిదండ్రులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. శ్రీ చైతన్య యాజమాన్యం ఇంత మోసం చేస్తారని ఊహించలేదని వాపోతున్నారు. విద్యాశాఖ అధికారుల అలసత్వం వల్లనే ఇటువంటి అక్రమ పాఠశాలలు పుట్టుకొస్తున్నాయని, తద్వారా విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతుందని విద్యార్థి సంఘాల నాయకులు మండిపడుతున్నారు.

# హలో బీసీ ఛలో డిల్లీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రణవ్

**- బీసీలకు 42 శాతానికి కట్టుబడి ఉన్నాం.- బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్.**







**హుజురాబాద్/ఆగస్టు6(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ పార్టీ బీసీల రిజర్వేషన్లకు కట్టుబడి ఉందని,దానికి మద్దతుగా అసెంబ్లీ లో,క్యాబినెట్ లో తీర్మానం చేసి పార్లమెంట్ ఆమోదానికి పంపామని కేంద్రంలోని బీజేపీ లోకసభలో బీసీ రిజర్వేషన్ చేయించాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నా కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ తో పాటు రాష్ట్ర టీపీసీసి ఉపాధ్యక్షులతో పాటు పాల్గొన్నారు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అమలుకు కట్టుబడి బిల్లుకు ఆమోదం తెలిపి రాష్ట్రపతి,గవర్నర్ దగ్గరికి పంపామని వెంటనే ఆమోదం తెలిపాలని కోరారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లాడ పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలి






**తల్లాడ/ఆగస్టు6(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలనితల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు అన్నారు. తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా బుధవారం లూర్దు మాత హై స్కూల్ , నారాయణపురం ఆవరణ లో మామిడి, జామ, పలు రకాల పూల,మొక్కలు నాటరు. ఈ సందర్భంగా అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు,డిస్ట్రిక్ట్ క్యాబినెట్ కోఆర్డినేటర్ కర్నాటి లక్ష్మారెడ్డి, జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు, మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్కూలు హాస్టల్ ఆవరణలో పలు రకాల పళ్ళ మొక్కలు పూల మొక్కలు నాటడం జరిగింది పిల్లలందరినీ తలా ఒక మొక్కను జాగ్రత్తగా చూసుకొని పెంచాలని తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో డిసి దగ్గుల రాజశేఖర్ రెడ్డి, మాజీ సెక్రటరీ కటికి వెంకటేశ్వరరావు, మాజీట్రెజరర్ శీలం వెంకటరెడ్డి, స్కూల్ హెచ్ఎం, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థిని ,విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

# విజయవంతమైన మెగా రక్తదాన శిబిరం

**105 యూనిట్ల రక్తాన్ని దానం చేసి చైతన్య స్ఫూర్తిని చాటుకున్న యువత**

**బి. ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజకుమార్**



**నర్సంపేట/ఆగస్టు6(జర్నలిస్ట్ వార్త):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ప్రొఫెసర్ జయశంకర్ సార్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం నర్సంపేట పట్టణంలో నెక్కొండ రోడ్ లో గల గ్రీన్ స్టార్ హాస్పిటల్ లో, రెడ్ క్రాస్ సంజీవిని బ్లడ్ బ్యాంకుల ద్వారా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.గత ఎనిమిది సంవత్సరాలుగా వీరి ఇద్దరి పుట్టిన రోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తునమన్నారు. అందులో భాగంగా నేడు నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో 105 మంది యువకులు రక్తదానం చేసి వారి యొక్క చైతన్య స్ఫూర్తిని చాటుకున్నారు

సామాజిక చైతన్య కలిగిన యువత తమ వంతు బాధ్యతగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవడం ఎంతో స్ఫూర్తినిచ్చిందని ఈ సందర్భంగా తెలిపారు.మెగా రక్తదాన శిబి రంలో పాల్గొని రక్త దాతలుగా నిలిచిన నియోజకవర్గం యువకులకు బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులకు మా యొక్క ప్రత్యేక కృతజ్ఞతలు,అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు.మెగా రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదాతలను అభినందించిన రాష్ట్ర నాయకులు రాయుడి రవీందర్ రెడ్డి , జిల్లా నాయకులు నల్ల మనోహర్ రెడ్డి , లెక్కల విద్యాసాగర్ రెడ్డి , నామాల సత్యనారాయణ ,పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి

మాజీ ఎంపీపీ కాట్ల భద్రయ్య పిఎసిఎస్ చైర్మన్ ఊరటి రవి బిఆర్టియు జిల్లా అధ్యక్షులు యువరాజు ,మాజీ కౌన్సిలర్ మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు



**వర్ధన్నపేట/ఆగస్టు6(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ 91వ జయంతి వేడుకను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తుళ్ళ కుమారస్వామి, పట్టణ అధ్యక్షులు గోధుమల మధు, మాజీ ఎంపీపీ అప్పారావు,మాజీ జడ్పిటిసి మార్గం బిక్షపతి,మాజీ సర్పంచులు సుంకరి.సాంబయ్య, పెంచాల కుమార స్వామి,సీనియర్ నాయకులు సిల్వర్ కుమార స్వామి,ఎరుకొండా.వేణుగోపాల్, పట్టణ యూత్ అధ్యక్షులు తిరుపతి సురేష్, పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి కొండేటి.శ్రీనివాస్, మైనార్టీ నాయకులు ఎండి రహీం,డివిజన్ అధ్యక్షుడు సుధాకర్, కొండేటి సంపత్, ఎండి రఫీ,భూక్య రామన్న,భూక్య గోరా,కొండేటి.కుమార్,పాషా పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శించిన బి ఆర్ ఎస్ నాయకులు





**వర్ధన్నపేట/ఆగస్టు6(జర్నలిస్ట్ వార్త):** రామవరం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు కర్ర వెంకటరెడ్డి అనారోగ్యంతో చనిపోగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు బి ఆర్ ఎస్ నాయకులుఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తుళ్ళ.కుమారస్వామి,మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు,మాజీ జెడ్పిటిసి,మార్గం బిక్షపతి,మాజీ వైసీపీ చొప్పరి సోమలక్ష్మి సోమయ్య,సీనియర్ నాయకులు, సిల్వర్ కుమార్ స్వామి,తుమ్మల యాకయ్య,గ్రామం మాజీ సర్పంచ్ కర్ర వెంకటరెడ్డి,రైత్ కన్వీనర్ సత్యం గ్రామ పార్టీ అధ్యక్షుడు చిలుములఎల్లయ్య, మాజీ సర్పంచ్లు, సొసైటీ వైస్ చైర్మన్, పార్టీ శ్రేణులు,వారు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్స్ లేని 51 వాహనాలు సీజ్, ఎస్సై వెంకటేష్



**తల్లాడ/ఆగస్టు6(జర్నలిస్ట్ వార్త)** :నెంబర్ ప్లేట్స్ లేని 51 వాహనాలు సీజ్ చెయ్యడం జరిగిందని ఎస్సై వెంకటేష్ తెలిపారు.తల్లాడ మండల కేంద్రంలో పోలీస్ అధికారుల స్పెషల్ డ్రైవ్ మండలంలో ఎస్ ఐ ఎన్ వెంకటకృష్ణ ఆధ్వరంలో బుధవారం వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను సరైన పత్రాలు లేని వాహనాలను లేని 51 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి వాహన దారులపై కేసు నమోదు చేయటం జరిగిందని ఎస్ఐ తెలిపారు.వాహనాలు పత్రాలు నెంబర్ ప్లేట్ ఉండే విధంగా చూడాలని అలాగే హెల్మెట్ ధరించుకోవాలని ముఖ్యమైనదని వెల్లడించారు ఒకవేళ టూవీలర్ వాహనానికి సరైన పత్రాలు లేకపోతే వారి పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు స్పెషల్ డ్రైవ్ లో ట్రైనింగ్ ఎస్సై బానోత్ వెంకటేష్ కానిస్టేబుల్ లక్ష్మణ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ ఆశయాలు కొనసాగించాలి

**తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య**



**వర్ధన్నపేట/ఆగస్టు6(జర్నలిస్ట్ వార్త):**గద్దర్ ఆశయాలు కొనసాగించాలనితెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య అన్నారు. బుధవారంవర్ధన్నపేట మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో ప్రజాయుద్ధనౌక గద్దర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గద్దర్ ఉద్యమ స్ఫూర్తిని ప్రచారం చేస్తూ ఆయన ఆశయాలు కొనసాగించలన్నారు. గ్రామ గ్రామాన ప్రజా ఉద్యమాలు చేస్తూ ముందుకు పోవాలని వివరించారు. రాజకీయ చైతన్యం చేస్తూ రాజ్యాధికారమే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమం లోజాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మరి పట్ల అంజయ్య, రమేష్, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా ఎస్సై పి రామారావు ను సన్మానించిన జర్నలిస్టులు

### సేవా కార్యక్రమాల్లో రామారావు కృషి అభినందనీయం

### : ఏనుగు వెంకటేశ్వరావు



**తల్లాడ/ఆగస్టు6(జర్నలిస్ట్ వార్త):** వైరా ఎస్సై రామారావు తన విధులు నిర్వహిస్తూ సమాజ సేవా కార్యక్రమలలో ఆయన చేస్తున్న సెవలు ఎంతో అభినందనీయమని ప్రజాపక్షం బ్యూరో టి యు డబ్ల్యూ ఐజేయు జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరావు అన్నారు. బుధవారం తల్లాడ ఆర్బి గార్డెన్ లో జరిగిన కార్యక్రమంలో వైరా ఎస్సై పి రామారావు ను తల్లాడ, ప్రజాపక్షం జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. టి యు డబ్ల్యూ జే ఐ జే యు జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరావు తల్లాడు ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బహుదూర్ సీతారాముల, టికే ప్రసన్నన్ తో కలిసి ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా ఏనుగు వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఎస్సై పి రామారావు కృత్రిమ కాలులు ఏర్పాటు విషయంలో ఎంతో చోరీలు చూపుతు ఎంతోమంది వికలాంగులకు అండగా నిలబడి వారు నడిచే విధంగా కాలు ఏర్పాటు చేయడంలో తన వంతు చేస్తున్న కృషి ఎంతో గొప్పదని అలాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఘనంగా రామస్వామి71వ జన్మదిన వేడుకలు



**నర్సంపేట/ఆగస్టు6(జర్నలిస్ట్ వార్త):** గోక రామస్వామి జన్మదిన వేడుకకు బంధు మిత్రులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.బుధవారం
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా తెలంగాణా రాష్ట్ర కమిటీ (టి.పి.సి.సి.) సభ్యులు పెండెం రామానంద్" మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించినారు.ఈ సందర్భంగా టి.పి.సి.సి. సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ మొక్కలే ప్రాణం గా తన పుట్టినరోజు సందర్భంగా ప్రతీ సంవత్సరం మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని కొనియాడారు.సమాజం లోని ప్రతీ ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక ఉద్యమం గా చేపట్టి అడవుల శాతాన్ని పెంచడానికి సామాజిక బాధ్యత గా గుర్తించి కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ప్రతీ ఒక్కరు తమ పుట్టినరోజు సందర్భంగా కనీసం ఒక మొక్క అయినా నాటి సంరక్షించాలన్నారు.ఈ కార్యక్రమం లో గోకా లీలావతి మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు గోకా వినోద్ దంపతులు, ప్రతిభ సంస్థ నిర్వాహకులు గిరగాని సుదర్శన్ గౌడ్, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి బోయిని వెంకటస్వామి, సామాజిక కార్యకర్త మొగిలి చర్ల రాము, కాంగ్రెస్ నాయకులు బీరం భరత్ రెడ్డి, దూదిమెట్ల కుమార్, మదాసి రవి ఆర్టిస్ట్ రాజు, గుగులోతు బాలు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన బిడ్డకు వెంటనే తల్లి పాలు పట్టించాలి



**కల్లూరు/ఆగస్టు6(జర్నలిస్ట్ వార్త):** మండల పరిధి ముచ్చవరం గ్రామ పంచాయతీ లో బుధవారం అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి సూపర్వైజర్ సుజాత ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ
బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలని,కాన్పు జరిగిన వెంటనే సాధ్యమైనంత త్వరగా బిడ్డకు పాలు పట్టించాలని తెలిపారు.ఈ ముర్రుపాలు తాగటం వలన బిడ్డకు వ్యాధిని నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని జీవితాంతం అనారోగ్య సమస్యలు రావని తెలియచేసారు.తల్లులకు బాలింతలకు గర్భిణీలకు సూపర్వైజర్ తగు సూచనలు సలహాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారినణి రూప, అంగన్వాడి టీచర్ లు సులోచన, శైలజ, వెంకటలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వైద్య, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, గ్రామం ప్రజలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీజే బాక్స్,మైక్ సెట్ అందించిన శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి/ఆగస్టు6(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని ఊకల్ గ్రామ పరిధిలోని బీల్ నాయక్ తండ మహిళల కోరిక మేరకు బుధవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరు పాటి శ్రీనివాస్ రెడ్డి మైలారంలోని ఆయన నివాసంలో తండా వాసులకు డీజే బాక్స్,మైక్ సెట్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఎనగందుల యాకనారాయణ, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,బిల్లా వెంకట్ రెడ్డి, ఐత రాంచందర్,ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, కోలా సంపత్,బొడ్డు రంగయ్య, కుందూరు యాదగిరి రెడ్డి, సదా శ్రీనివాస్, గబ్బేట యాకయ్య, చందు రామ్, ఉబ్బని సింహాద్రి, రమేష్, గౌని అఖిల్, గుండె రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయులు కట్టిన అతిపెద్ద చెఱువు మన గణసముద్రం చెఱువు

### 14 అడుగుల డెడ్ స్టోరేజ్ లో గణసముద్రం చెఱువు -దాదాపు 10000 ఎకరాల రైతులకు నష్టం వాటిల్లే ప్రమాదం





**గణపురం/ఆగస్టు6(జర్నలిస్ట్ వార్త):**
14 ఫీట్ల డెడ్ స్టోరేజ్లో కాకతీయులు కట్టిన గణపురం మండలంలోని గణసముద్రం అని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అన్నారు.బుధవారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గణపురం మండలం లోని గణసముద్రం చెఱువునీ భూపాలపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణపురం మండలంలోని గణసముద్రం ప్రాంగణంలో ఉన్నాం కాకతీయులు కట్టిన పెద్ద చెఱువు ఇది రైతులు ప్రతి సంవత్సరం ఈ చెఱువు పై ఆధారపడి రెండు పంటలు పండిస్తారన్నారు. దాదాపు డైరెక్ట్ గా 5000 ఎకరాలు, ఇండైరెక్ట్ గా మరో 5000 ఎకరాలు మొరంచపల్లి వాగు ద్వారా మరో 5000 నుండి 10 వేల ఎకరాల్లో పంటలు పండిస్తారు.ఈ సంవత్సరం వర్షాలు ఆశించిన స్థాయిలో కురవడం లేదు.
ఎప్పుడూ ఈ చెఱువు 30 అడుగుల పైన స్టోరేజ్ కలిగి ఉండే ఈ చెఱువు ఇప్పుడు 14 ఫీట్ల డెడ్ స్టోరేజ్ లో ఉంది.ఇలాంటి పరిస్థితి వచ్చినప్పుడు చెఱువు నింపేలా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారితో మాట్లాడి దేవాదుల ప్రాజెక్టు నుండి గ్రావిటీ కెనాల్ ద్వారా నీలు తీసుకురావాలని నిధులు మంజూరు చేసి టెండర్లు పిలవడం జరిగింది.ఈ అసమర్థ ప్రభుత్వం ఇప్పటి వరకు పనులు ప్రారంభించక పోవడం చాలా దురదృష్టకరం.
తక్షణమే ఇరిగేషన్ అధికారులు, జిల్లా కలెక్టర్ గారు స్పందించి గణప సముద్రాన్ని నీటితో నింపాల్సిందిగా రైతుల పక్షాన డిమాండ్ చేశారు.

## ఘనంగా జాతిపిత జయశంకర్ జయంతి వేడుక



**సత్తుపల్లి/ఆగస్టు6(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమం సత్తుపల్లిలో సృజన సాహితీ సమాఖ్య కార్యాలయంలో జరిగింది. సారు చిత్రపటం వద్ద సృజన సభ్యులు పుష్పాలతో నివాళి ఘటించారు.ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ వెనుకబాటు తనానికి గల కారణాలను అన్వేషించి సోదాహరణంగా ప్రపంచానికి తెలిపిన మహనీయుడు జయశంకర్ అని సృజన సభ్యులు గుర్తు చేసుకున్నారు.ఆరు దశాబ్దాలపాటు రాష్ట్ర ఆవశ్యకతను విశ్వవ్యాప్తం చేసిన మహనీయునిగా జయశంకర్ కీర్తి గడించారని పేర్కొన్నారు.ఈ
కార్యక్రమంలో సృజన అధ్యక్ష,ప్రదాన కార్యదర్శులు గట్టైవాసు,రామకృష్ణలతో పాటు మధుసూదన రాజు, నాగేశ్వరరావు, నరసింహారావు, బాబి,దేవళ్ళ రామకృష్ణ పాల్గొన్నారు.

### తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన

## మహనీయుడు ఆచార్య జయశంకర్

### -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**భూపాలపల్లి/ఆగస్టు6(జర్నలిస్ట్ వార్త):** స్వరాష్ట్ర సాధనలో జీవితాన్ని త్యాగం చేసినమహనీయుడు ఆచార్య జయశంకర్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన జయంతి వేడుకల్లో ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు, ఆలోచనలు నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశలు కృషి చేశారని ఆయన త్యాగనిరతిని కొనియాడారు . ఆచార్య జయశంకర్ సేవలు నేటి తరానికి తెలియాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. 1969 తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా నిలిచారని పేర్కొన్నారు. స్వరాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుని ఆశయాలు సాధనకు మనమంతా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కలెక్టరేట్ ఏఓ మురళీధర్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పలిమల మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటన







**భూపాలపల్లి/ఆగస్టు6(జర్నలిస్ట్ వార్త):** మారుమూల అటవీ ప్రాంతమైన పలిమల మండలంలో జిల్లా కలెక్టర్ బుధవారం విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మొదటగా పంకెన గ్రామంలోని కెజిబివి పాఠశాలను సందర్శించి 6వ తరగతి విద్యార్థులతో పాఠాలు చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలోని స్టోర్ రూమ్, వంట గది, సైన్స్ ల్యాబ్ ను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, భోజనంలో నాణ్యత తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నాణ్యత లోపించకుండా చూసుకోవాలని, ఏవైనా జాప్యం లేదా నిర్లక్ష్యమైతే కఠిన చర్యలతో పాటు అవసరమైతే సస్పెన్షన్ చేసేందుకు కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. విద్యార్థుల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపాలని వారిలో ఉన్న ఆసక్తిని గమనించి ప్రోత్సహిస్తే అద్భుతమైన ఫలితాలు రాబొట్టొచ్చని సూచించారు.అనంతరం పలిమల మండలం కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సమీకృత కార్యాలయాల భవన నిర్మాణ పనులు, ఏంఆర్ సి భవనాలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోడ్డు, ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు విడుదల చేస్తామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ క్యాంప్లెక్స్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు.
అనంతరం నర్సరీని పరిశీలించిన కలెక్టర్, నర్సరీలో వెదురు మొక్కల పెంపకం తీరును పరిశీలించారు. ఈ ప్రాంతం వెదురు మొక్కల పెంపకానికి అనుకూలం కావడంతో వెదురు మొక్కలు పెంపకానికి చర్యలు తీసుకోవాలని అటవీశాఖ అధికారులకు సూచించారు.
అక్కడి నుంచి మొదెడు రేంజ్ పరిధిలోని దట్టమైన అడవిలో పర్యటించి అటవీ శాఖ వాచ్‌టవర్, అడవుల సంరక్షణ, పెంపకానికి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు.అటవీ శాఖ వాచ్ టవర్ ప్రాంతంలో



మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ఖాళీగా ఉన్న అటవీ భూముల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, తహసీల్దార్ అనిల్, ఎంపిడిఓ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన మండల నాయకులు



**కల్లూరు/ఆగస్టు6(జర్నలిస్ట్ వార్త):** పట్టణ పరిధిలో ప్రయివేట్ హాస్పిటల్ లో అనారోగ్యం తో చికిత్స పొందుతున్న మాడబోయిన జింకయ్య, బస్విరెడ్డి లు బుధవారం కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు హాస్పిటల్ కి వెళ్లి డాక్టర్ తో మాట్లాడి చికిత్స పొందుతున్న వారి ఆరోగ్యం వివరాలు తెలుసుకొని వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయుకులు లక్కినేని కృష్ణ,ఏనుగు సత్యంబాబు, బాగం ప్రభాకర్ చౌదరి,తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్,పెద్దపోయిన శ్రీనువాసరావు, ఉస్మాన్,తురాబ్ అలీ,రాజబోయిన శ్రీను, తోట సుబ్బారావు, బాజీ, భైర్ల కాంతారావు,బాబురావు లు పాల్గొన్నారు.



# బయ్యారం చెరువు నిండా నీరు

# పెద్ద కాలువల నిండా చెత్తాచెదారం...!



**కాలువ పూడికతీత పనులు -నత్త నడక**

**సాగునీటి కాలువలు అధోగతి.**

**పట్టింపు లేని శాఖ అధికారులు.**

**కాలువలలో నీరు రాక రైతులుతీవ్ర ఆందోళన.**

**తరుణం దాటిపోతే - వరి నాట్లు ఎట్లా వేయాలి.**

**చూసి చూడనట్లు ప్రజాప్రతినిధులు.**





**మహబూబాబాద్ భ్యూరో/ఆగష్టు6(జర్నలిస్ట్ వార్త):** బయ్యారం , కాకతీయులనాటి బయ్యారం చెరువుకి పాలకుల, అధికారుల నిర్లక్ష్యంతో, కాలువ పూడికతీత పనులు కాక పోవడంతో ,రైతులు వరి నాట్లు వేసుకుందామంటే కాలువల ద్వారా నీరు రాక తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరి ఖరీఫ్ పంటకాలం ఆగస్టు మాసంతో ముయ్యడంతో నేటి వరకు పెద్ద కాలువ పనులు పూర్తి కాకపోవడంతో చివరి ఆయకట్టు సాగుతారు రైతులకు నీరు రాక, తీవ్ర వర్షాభావం ఉన్న చెరువు నిండా నీరు ఉండి కూడా నీటిని అందించలేని దయనీయ స్థితిలో పాలకులు పనిచేస్తున్నారని రైతులు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. బయ్యారం చెరువు పెద్ద కాలువ మరమ్మతు, పూడికతీత పనులను ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్యు జులై 3వ తారీఖున ఇరిగేషన్ శాఖ ద్వారా సుమారుగా 36 లక్షలు వెచ్చించి కాల్వల పనులు ప్రారంభిస్తున్నట్లు హడావుడి చేసినా, నెల రోజులు దాటిన, నేటి వరకు పెద్ద కాలువల పనులు పూర్తికాలేదు. కాలువల ద్వారా నీరు పారడం లేదు.బయ్యారం చెరువు సుమారుగా 12 వందల నుండి 14 వందల ఎకరాల విస్తీర్ణం ఉంటుంది. చెరువు తూముల నుండి ప్రధానంగా మూడు పెద్ద కాలువలు, ఇర్సులాలాపురం ,ధర్మాపురం,గుండ్లోరి, వెంకట్రాంపురం,తునిక కాలువల ద్వారా సుమారుగా 8 కిలోమీటర్ల నుండి పది కిలోమీటర్ల మేర వరకు కాలువలు విస్తరించి చివరి ఆయకట్టు వరకు ఉన్నాయి. కాలువలు చెత్త,పిచ్చి మొక్కలతో,మట్టితో, పేరుకుపోయి, గండ్లు పడి ఉన్నాయి. ప్రధాన కాలువల ద్వారా స రైతుల వ్యవసాయ పంట పొలాలు సుమారుగా 14 నుండి 15 వేల ఎకరాల వరకు నీటిని అందిస్తాయి.

బయ్యారం చెరువు తూముల ద్వారా ఎమ్మెల్యే కోరం కనకయ్య జులై 27 తారీఖున నీటిని విడుదలను తూములు ఓపెన్ చేసి ప్రారంభించినట్లు హడావుడి చేశారు. నాటినుండి నేటి వరకు కాలువల ద్వారా నీరు రాక రైతులు నానా అవస్థలు పడుతూ ఉన్నారు. నాట్లు వేసిన రైతులు నీరు రాక, రైతుల వ్యవసాయ పనులు నత్తనడకన సాగిస్తూ ఉన్నారు. వ్యవసాయ కూలీల ఇబ్బందులతో చెరువు కింద సుమారుగా 10,వేల ఎకరాలు వరి విత్తనాలను రైతులు వెదజల్లు పద్ధతిలో విత్తుకోవడం జరిగింది. విత్తుకున్న విత్తనాలకు నెల రోజులు దాటినా నీరు అందించ వలసి ఉన్న నీరు రాక పంట పొలాలు వాడిపోతున్నాయి.మరి కొంత మంది రైతుల పొలాల్లో నీటి కొరత కారణంగా కలుపు తీవ్రత ఎక్కువగా ఉందని తెలుపుతున్నారు. మరికొంతమంది రైతులు తమ పొలాలు దుక్కులు దున్నుకొని నీరు రాక పోవడంతో వరి నాట్లు పడక దుక్కులు ఎండుతున్నట్లు ఆరోపిస్తున్నారు.

### బయ్యారం ఇరిగేషన్ ఏఇ అఖిల.

పనులు చేస్తున్నాం. కాలువలు పనుల వలన రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసింది. కాలువలపై డ్రాపులు,నిర్మించాం. ధర్మాపురం, నక్కల, తునిక కాలువ పనులు పూర్తి అయినాయి.సాగరం కాలువ,గుండ్లోరి,పెద్ద కాలువ పనులు రెండు ,మూడు రోజులలో పనులు పూర్తి చేస్తాం.

### జాఫర్ బాధ రైతు: జైత్రం



చెరువు నిండిన కాలువలు పనిచే కాలువలలో పూడికతీత పనులు ఇంతవరకు చేయలే ప్రతి సంవత్సరం చెరువు నిండిన తర్వాత కాలంలోకి నీళ్లు విదిల్చుతూ ఆదరాబాదరాగా పనులు చేసి వెళ్తారు.కాలువలో మట్టి,చెత్త సరిగా తీయరు. ఇప్పటివరకు కాలువలో నీళ్లు రాకుంటే.. పంటలు ఎట్ల పండుతాయి. నీళ్ళకి ఇబ్బంది ఉన్నదని వరి విత్తనాలు చల్లుకున్నాం.చెరువు నిండా నీరు ఉన్నా,నీళ్లు ఎప్పుడు వస్తాయో ఎవరికి తెలవదు. ఇట్లైతే ఎట్లా..ఎవరిని అడగాలి .ఆగస్టు మాసం దాటితే వరి నాట్లేస్తే పంటలు పండుతాయా..!

### బయ్యారం రైతు బాలిని వీరభద్రం



వెదజల్లు పద్ధతిలో వరి విత్తనాలను విత్తాను. గుండ్లోరి కాలువ కింద కౌలుకు తీసుకొని పొలం చేస్తున్నా.. కాలువలు చెత్త పేరుక పోయి.నీరు రావట్లే.. వర్షాలు సరిగా పడతలేదు. పొలాలు ఎండుతున్నాయి .చెరువు నీరు రాట్లే. పంటలు పండుతాయో ఎండుతాయో..వంద రోజుల పనిలో కాలువలు అధికారులు పనులు చేసి బాగుచేయచ్చు కదా..! నీరు కాలువలలో మంచిగా వచ్చేవి కదా..!

















# ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు



**కల్లూరు/ఆగస్టు6(జర్నలిస్ట్ వార్త):** పట్టణ పరిధిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం లో బుధవారం వ్యవసాయం మార్కెట్ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి దిక్సూచిగా స్వరాష్ట్రం కోసం నిరంతరం తపించిన మహోన్నత వ్యక్తి జయశంకర్ సార్ అని కొనియాడారు. రాష్ట్ర సాధనే ధ్యేయంగా తాను చేసిన త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అనంతరం తెలంగాణ జాతిపిత ఆచార్య జయశంకర్ జయంతిని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లక్కినేని కృష్ణ,ఏనుగు సత్యంబాబు,బాగం ప్రభాకర్ చౌదరి,తక్కెళ్ళపాటి ప్రసాద్, పెద్దబోయిన శ్రీనివాసరావు, ఉస్మాన్, తాళ్లూరి రమేష్,బైర్ల కాంతారావు,ఉబ్బన కరుణాకర్,పసుపులేటి శ్రీనివాసరావు, పుల్లాచారి, రేపాకులరామకృష్ణ,దేవరపల్లి శ్రీను, శీలం నాగిరెడ్డి,తోట సుబ్బారావు, గురవయ్య కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు సాగునీరు ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం

**- మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.**



**రాయపర్తి/ఆగస్టు6(జర్నలిస్ట్ వార్త):** రైతులకు కరెంట్,సాగునీరు ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించారు. బుధవారం మండలంలోని మైలారం గ్రామంలో చెరికల కమిటీ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో ఊకల్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ,బీజేపీ నాయకులు నాగపూరి రాంబాబు ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు దికొండ దేవేందర్,దికొండ సుధాకర్, దామర శెట్టి ఆగయ్య,బుర్ర రవి,కత్తి వెంకన్న, బండారి రాజు, రామగిరి భాస్కర్, అడ్లూరి రాంబాబు, చిదిరి రాజు, బండపల్లి సిద్దు లు బీజేపీ వీడి మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబి కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ అబద్ధపు హామీలతో గద్దె నెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. కేసీఆర్ పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారని,కాంగ్రెస్ పాలనలో రైతులు అరిగోస పడుతున్నారని అన్నారు. కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత మాదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ ను బిఆర్ఎస్ నాయకులను ఇబ్బందులు పెట్టాలని కాంగ్రెస్ నాయకులు చూస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం అయిందినని అన్నారు. బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఇబ్బంది పెడితే ప్రజలందరూ తిరగబడుతారని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టకుండా బిసి రిజర్వేషన్ల పేరుతో సిఎం రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని అన్నారు. ఓటమి భయంతోనే స్థానిక ఎన్నికలు జరుగకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్,మాజి ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఎనగందుల యాకనారాయణ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,బిల్లా వెంకట్ రెడ్డి, గారే నర్సయ్య,ఐత రాంచందర్, లేతకుల మధుకర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, కోలా సంపత్,బొడ్డు రంగయ్య, కుందూరు యాదగిరి రెడ్డి, సదా శ్రీనివాస్, గబ్బేట యాకయ్య, చందు రామ్, ఉబ్బని సింహాద్రి, రమేష్, గౌని అఖిల్, గుండె రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలను సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి





**కల్లూరు/ఆగస్టు6(జర్నలిస్ట్ వార్త):** పట్టణ పరిధిలో ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలికల పాఠశాల లో అల్పాహారం వికటించటం తో ఫుడ్ పాయిజన్ అయిన సంఘటన లో ప్రభుత్వం హాస్పిటల్ నందు చికిత్స పొందిన విష్యం తెలిసిందే అట్టి విష్యం తెలుసుకుని బుధవారం ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలికల పాఠశాలను సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యం శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయ్. ఆశ్రమ పాఠశాలకు వెళ్లి అల్పాహారం పడక విద్యార్థినిలు అస్వస్థకు గురైన సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నా డాక్టర్ కళావతి భాయ్ వసతి గృహంలో వంటశాలను పరిసరాలను పరిశీలించి హాస్టల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సీజనల్ వ్యాధుల పట్ల క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని మరియు ప్రభుత్వ డెలివరీల సంఖ్యను పెంచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సీతారాం, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వెంకటరమణ, వైద్యాధికారి డాక్టర్ నవ్య కాంత్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరినా బిఆర్ఎస్ నాయకులు

**-కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఝాన్సీ రెడ్డి**



**రాయపర్తి/ఆగస్టు6(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని మొరిపిరాల గ్రామానికి చెందిన యాదవ కులస్తులు,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి తొర్రూరు మండలంలోని చెర్లపాలెం గ్రామంలో బుధవారం టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఝాన్సిరాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న బీసీలకు 42% రాజకీయ ప్రాతినిధ్యం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతర పోరాటం చేస్తోందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, బీసీల ఎదుగుదల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం లభిస్తుందనీ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలకు పూర్తి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, కొండూరు గోపాల్ రెడ్డి, బిజ్జల సోమన్న, గుగులోత్ బిక్షం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ధర్మసాగర్ మండలం ముప్పారం పరిధిలోని కేజీబీవీని సందర్శించిన జిల్లా కలెక్టర్**



**హనుమకొండ బ్యూరో/ధర్మసాగర్ ఆగస్టు6(జర్నలిస్ట్ వార్త):** విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారంలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం ( కేజీబీవీ)ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. కేజీబీవీ లోని తరగతి గదులు, స్టోర్ రూమ్, డార్మెట్రీ, వంటగదిని తనిఖీ చేశారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థినులు, ఉపాధ్యాయులతో కలెక్టర్ మాట్లాడారు. స్టోర్ రూమ్ లోని కూరగాయలు, నిత్యావసర వస్తువులను పరిశీలించారు. పాఠశాల ప్రాంగణం, పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థినుల అభ్యసన సామర్థ్యాలను మరింత మెరుగుపరచాలని అన్నారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, తహసీల్దార్ సదానందం, పాఠశాల ప్రత్యేక అధికారి మాధవి, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

# ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు



**రాయపర్తి/ఆగస్టు6(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాధనకై తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని, తెలంగాణ తొలి తరానికి ఊపిరి మలి తరానికి మార్గదర్శి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మునావత్ హమ్యా నాయక్,పాలకుర్తి సోమనాధ ఆలయ చైర్మన్ పీఎం కృష్ణమాచార్యులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్, మాచర్ల ప్రభాకర్,చెవ్వ కాశీనాదం,బద్దం రంగారెడ్డి, వనజారాణి,చిర్ర మల్లయ్య,ఎండి నయీమ్, ఎండి ఉస్మాన్, ఉల్లెంగుల నర్సయ్య, గారే బిక్షపతి, సోడెపు శ్రీనివాస్,ఐత కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్న వస్త్రాలు కావాలి అన్వాయిదాలు కాదు





**హనుమకొండ బ్యూరో/ఆగస్టు 6** ధర్మసాగర్ (జర్నలిస్ట్ వార్త): ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో, ఆగస్టు 6 జన విజ్ఞాన వేదిక ధర్మసాగర్ మండల వార్షిక సభ ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు ."ప్రపంచ శాంతి కోసం సైన్స్ "అను అంశాల నిర్వహించిన ఈ సదస్సులో విద్యార్థులు కవితల ,ద్వారా ఉపన్యాసాల ద్వారా ప్రపంచ శాంతికి మనమంతా కట్టుబడి ఉండాలని తెలిపారు .ఈ సదస్కు ముఖ్యఅతిథిగా, ప్రధాన వక్తగా హాజరైన విశ్రాంత అటవీ అధికారి కాజీపేట పురుషోత్తం మాట్లాడుతూ హిరోషిమా, నాగసాకిలపై అన్వర్థ దాడులు ప్రపంచ మానవ చరిత్రలో అత్యంత విషాదకరమైన సంఘటన. దీనివల్ల వేలాది మంది మానవులు చనిపోవడం అత్యంత బాధాకరం. మానవ అభివృద్ధికి ,సంక్షేమానికి కావాల్సింది అన్న వస్త్రాలు కానీ అన్వాయిదాలు కాదు. శాస్త్ర సాంకేతిక ఫలాలు మానవ ప్రగతికి తోడ్పడాలి కానీ వినాశనానికి కాదు అన్నారు. సదస్సు సమన్వయకర్త సురేష్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు జన విజ్ఞాన వేదిక ధర్మసాగర్ మండలంలో గత సంవత్సర కాలంగా చేసిన కార్యక్రమాల నివేదికను తెలిపారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు కవితా దేవి మాట్లాడుతూ పాఠశాలల్లో నిర్వహించే ఇలాంటి వైజ్ఞానిక సదస్సులు విద్యార్థుల్లో బాల్య దశలోనే ప్రశ్నించే తత్వము, శాస్త్ర దృక్పథము పెంపొందేలా చేస్తాయని అన్నారు .ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మజ, కిరణ్మయి ,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ



**రాయపర్తి/ఆగస్టు6(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట రవి తల్లి కుంట బుచ్చమ్మ అనారోగ్యంతో మరణించగా బుధవారం బుచ్చమ్మ పార్థివా దేహానికి మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నివాళ్లు అర్పించి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఎనగందుల యాకనారాయణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, గారే నర్సయ్య,ఐత రాంచందర్, పోగులకొండ వేణు,ముద్రపోయిన సుధాకర్, చందు రాము యాదవ్, చిన్నాల ఉప్పలయ్య, మర్రి వెంకటేశం,ఐత శంకరయ్య, ఉబ్బని సింహాద్రి, చందు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల బారిన పడకుండా స్థానికులకు అవగాహన కల్పించాలి ..

**-జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో**



**బయ్యారం/ఆగస్టు6(జర్నలిస్ట్ వార్త):** సీజనల్ వ్యాధుల బారిన పడకుండా స్థానికులకు అవగాహన కల్పించి సిబ్బంది ఆసుపత్రిలో అందుబాటులో ఉండాలని, ప్రతి ఒక్కరికి సీజనల్ వ్యాధుల శిరస్సులకు వైద్యం అందించాలని మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. బుధవారం బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రిలో రిజిస్టర్ను పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ సిబ్బంది ఆసుపత్రిలో నిత్యం అందుబాటులో ఉండి రోగులకు చికిత్స అందించాలని సూచించారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆశ వర్కర్లను ఆరోగ్య సిబ్బందిని ఎప్పటికప్పుడు తగు సూచనలు ఇవ్వాలని కోరారు సీజనల్ వ్యాధుల గ్రామాలలో క్యాంపులు నిర్వహించాలని సూచించారు. అనంతరం మండల కేంద్రము లోని బాలుర హై స్కూల్ ను సందర్శించి 10 వ,తరగతి పాఠ్యాంశాలు,విద్యా ర్థుల ప్రోగ్రెస్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు విజయకుమార్, ఏఎన్ ఎమ్ లు, ఫార్మాసిస్టు, ల్యాబ్ అసిస్టెంట్ , ఎంపిడిఓ విజయలక్ష్మి, ఎమ్ ఇఓ దేవేంద్ర చారి, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.